సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి ...
ఆదివారం 23 మార్చి 2025 , పేజీలు 04
అదిలాబాద్ - మంచిర్యాల
శ్రీ దినపత్రిక సూర్య
www.suryaa.com
★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్



మిషన్
# భగీరథ పథకం ద్వారా మారుమూల ప్రాంతాలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలి

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాదు ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధమైన తాగునీటిని అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం తుంపెల్లి గ్రామంలో మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి జరుగుతున్న నీటి సరఫరా ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, మిషన్ భగీరథ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలకు నీటి సమస్యలు లేకుండా ముందస్తు కార్యాచరణతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఇంటికి మీరు అందుతున్న సమయం, రోజు వివరాలను కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు.





మిగితా...2లో

10వ తరగతి
# వార్షిక పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి,మార్చి 22, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీవక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గర్మెళ్ళ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ట్రినిటీ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్యతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ఆర్.టి.సి. బస్సులు, ప్రశ్నా, జవాబు పత్రాల రవాణా, బందోబస్తు, పారిశుద్ధ్యం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అత్యవసర వైద్య సేవల నిమిత్తం వైద్య సిబ్బందిని నియమించి అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి, ఉంచడం జరుగుతుందని తెలిపారు, జిల్లాలో పరీక్షల నిర్వహాలు కొరకు 49 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్షల రెండవ రోజు 19 వేల 156 మంది హాజరు కావలసి ఉండగా 9 వేల 163 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారని, గతంలో అనుత్తీర్ణులైన వారు 3 మంది హాజరు కావలసి ఉండగా ఒక్కరు హాజరయ్యారని, మొత్తంగా 99.74 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని తెలిపారు.



పరీక్షల రాష్ట్ర పరిశీలకులు సత్యనారాయణరెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రశ్నాపత్రాల స్టోరేజ్ పాయింట్లు సందర్శించి ప్రశ్నాపత్రాల పంపిణీ విధానాన్ని పరిశీలించిన అనంతరం మంచిర్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,హాజీపూర్లో 1,లర్లెట్టిపేటలో 2,దండేపల్లిలో 2, జన్నారంలో 1 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు.జిల్లా విద్యాధికారి మంచిర్యాలలో5,నస్పూర్ 1 పరీక్షా కేంద్రాలను,అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్-1 పరీక్షా కేంద్రాన్ని, ఫ్లయింగ్ స్వాడ్ బృందాలు 20 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి
# వాహనాలు నడపకూడదు

**- ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్ మార్చ్ 22,సూర్య మేజర్ న్యూస్**

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలను పూర్తిగా అరికట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శనివారం ఇచ్చోడ, నేరడిగుండా, సిరికొండ మండలాల పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ,




మొదటగా సిబ్బంది ద్వారా గౌరవ వందనాన్ని స్వీకరించి, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాల పై కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.మండలాల పరిధిలో జాతీయ రహదారి ఉన్నందున ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతూ, ఎక్కువగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహిస్తూ, రోడ్డు ఇంజనీరింగ్ తప్పిదం ఉన్న ప్రదేశాలలో సైన్ బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, జిగ్జాగ్ పద్ధతిని ఆవలంబిస్తూ ప్రమదాలను అరికట్టాలని తెలిపారు. మండలాల పరిధిలో ఎలాంటి మత్తు పదార్థాలను, గంజాయి పండించడం సేవించడం లాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ( మిగితా.... 2లో )



# ఏప్రిల్ 1నుండి ప్రజలకు సన్న బియ్యం పంపిణీ

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

ఏప్రిల్ 1నుండి ప్రజలకు సన్న బియ్యాన్ని పంపిణీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు.రేషన్ దుకాణాలలో సన్నబియ్యం సరఫరా అంశంపై రేషన్ డీలర్లు, రెవెన్యూ అధికారులతో ఆయన శనివారం తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అన్ని రేషన్ దుకాణాలలో సన్నబియ్యాన్ని పంపిణీ చేయాలన్నారు. ప్రజలెవరికి ఎట్టి పరిస్థితుల్లోనూ దొడ్డు బియ్యాన్ని ఇవ్వవద్దు అన్నారు. సన్న బియ్యం జారీ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు. వేసవికాలం ఎండలు అధికంగా ఉన్నందున్న రేషన్ దుకాణాలకు వచ్చే ప్రజల దాహార్తి తీర్చేందుకు మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రజలుకు ఎండ నుంచి రక్షణ కల్పించేలా తగిన ఏర్పాట్లను చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సివిల్ సప్లయిస్ డిఎం వేణుగోపాల్, డిఎస్ఓ కిరణ్ కుమార్, రేషన్ డీలర్లు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే
# మంచి భవిష్యత్

**- జిల్లా పాలనాధికారి రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ రూరల్ చించు ఘాట్ నిర్మాన్,సర్వీస్‌నౌ సంస్థదత్తతతీసుకున్న గ్రామాన్ని శనివారం సందర్శించి, లైవ్ వుడ్ కిట్స్ లబ్ధిదారులకు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ్, సర్వీస్ నౌ సంస్థ దత్తత తీసుకొని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నారని అభినందించారు.గ్రామంలో మౌళిక వసతులతో పాటు విద్య, వైద్యం, ఆర్థికంగా అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నదని,ఆ సంస్థ నుండి వచ్చిన 20 మంది గ్రామాలను దత్తత తీసుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.ఈ సందర్భంగా 34 కుటుంబాలు ఈ గ్రామంలో ఉన్నాయని, వీటితో పాటు 17 గ్రామాలను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు.ఈ సంస్థ గత 5 సంవత్సరాల నుండి సేవలు అందిస్తున్నారని అన్నారు.దిశ మోడల్ స్కూల్ ద్వార నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తున్నారని,విద్యార్థులు మంచిగా చదువుకొని భావితరాలకు ఆదర్శంగా నిలవాలని, గ్రామాల నుండి ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలని కోరారు.అనంతరం ఐరన్‌తో చేసిన ఎడ్ల బండ్లను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్, సంభందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






సూర్య
ఆదివారం 23 మార్చి 2025

## మిషన్ భగీరథ పథకం ద్వారా మారుమూల ప్రాంతాలకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

మొదటి పేజీ తరువాయి...



ఎక్కడైనా పథకం సంబంధిత పైప్ లైన్లు లీకేజీ ఉన్నట్లయితే వెంటనే మరమ్మత్తులు చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించే విధంగా మిషన్ భగీరథ పథకం ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ నీటి నమూనాను పరిశీలించి పథకం ద్వారా ప్రతి గ్రామానికి సిద్ధమైన త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వేసవి కాలం దృష్ట్యా బావులు, బోరు బావులలో నీరు అడుగంటి పోయే అవకాశం ఉన్నందున ప్రజలు మిషన్ భగీరథ నీటిని వినియోగించుకోవాలని, పథకం ద్వారా సురక్షితమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు, ఇబ్బందులు లేకుండా నీటిని వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. బావులు, బోరుబావు లలో నీరు ఇంకినట్లయితే ట్యాంకర్లు, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. గ్రామంలోని ఓ. హెచ్. ఆర్. ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, గ్రామంలో ఎవరైనా మరుగుదొడ్ల కొరకు దరఖాస్తు చేసుకున్నట్లయితే వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం మంజూరుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, మిషన్ భగీరథ ఇంజనీర్లు, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**



ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం. శనివారం కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో మార్చి 22 అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా మండల రైతులకు, మహిళ సమాఖ్య సభ్యులకు నీటి పొదుపు, నిత్యజీవితంలో నీటి ప్రాముఖ్యత, ఇంకుడు గుంతలు, తదితర అంశాలపై భూగర్భ జల శాఖ అధికారులు అవల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా భూగర్భ జల శాఖ అధికారి పి. శ్రీనివాస బాబు మాట్లాడుతూ, నీరు లేకుంటే మానవ మనుగడ సాధ్యం కాదని, మనుషులకే కాకుండా జీవులన్నింటికీ నీరు చాలా అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా నీటిని వృధా చేయకుండా పొదుపు చేయాలన్నారు. ఎన్నో దేశాలు నీరు దొరకక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని. నీటిని పొదుపు చేయడం ద్వారా భావితరాలకు నీటిని అందించిన వారమవుతామని తెలిపారు. అనంతరం డిఆర్డిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీరు, నిత్యవసరాలకు వినియోగించిన నీరు ఇంకుడు గుంతలలో ఇంకి భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయి అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంకుడు గుంటల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆదర్శ రైతులు మల్లేష్, రాజమల్లు, బైరి గంగరాజు, లను అధికారులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అరుణ, మండల వ్యవసాయ అధికారి దినేష్, ఉద్యానవన అధికారి స్పందన, ఈజీఎస్ హెచ్ఆర్ సుధాకర్ , మిషన్ భగీరథ ఏఈఈ అభిలాష్, నీటిపారుదల ఏఈఈ విశాల్, మండల పంచాయతీ రాజ్ అధికారి కవిరాజ్, రైతులు, మహిళా సమాఖ్య సంఘ సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపకూడదు - ఎస్పీ అఖిల్ మహాజన్

మొదటి పేజీ తరువాయి...

ఇచ్చోడ మండల కేంద్రంలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తదితకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతూ అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ముందస్తు మీటింగ్లు నిర్వహిస్తూ



పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. ముఖ్యంగా రహదారిలో దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు మద్యం సేవించడం లాంటి వాటిని ఉపేక్షించకుండా నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ అప్రమత్తమై విధుల నిర్వర్తించాలని సూచించారు. ఆదివాసి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ గంజాయి వల్ల ప్రభుత్వ పథకాలను నష్టపోతారు అనే విషయాన్ని తెలియజేస్తూ చైతన్య పరచాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఉన్న సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, యువతకు చదువుతూ ఉన్న లబ్ధిపై అవగాహన కల్పించే చైతన్యపరచాలని సూచించారు. స్టేషన్ల పరిధిలో రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడ సిఐ భీమేష్, ఎస్సైలు తిరుపతి, శ్రీకాంత్, శివరాం ప్రసాద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం ప్రతి సోమవారం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమం

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం ప్రతి సోమవారం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.వేసవి కాలం అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో 24.03.2025 నుండి ప్రతీ సోమవారం ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి తమ అర్జీలను సమర్పించేందుకు వీలుగా ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు టెలి ఫోన్ ప్రజావాణి నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలు తమ ఇంటి వద్ద నుంచే 91005 77132 ఫోన్ నంబర్ ను సంప్రదించడం ద్వారా నేరుగా తమ సమస్యలను తెలిపి, దరఖాస్తులను వాట్సప్ ద్వారా పంపవచ్చునన్నారు. టెలిఫోన్ ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, ఆన్ లైన్ లో నమోదు చేసి పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు యధావిధిగా సాధారణ ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని దూర ప్రాంత ప్రజలు టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చేపల పెంపకం ద్వారా అదనపు ఆదాయాన్ని పొందవచ్చు - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాదు ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అనేక అవకాశాలు కల్పిస్తుందని, ఈ క్రమంలో చేపల పెంపకం ద్వారా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు మరింత అదనపు ఆదాయాన్ని పొందవచ్చని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శనివారం జిల్లాలోని రెబ్బెన మండలం లైన్ గూడ గ్రామంలో ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ఏర్పాటుచేసిన చేపల పెంపకం కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అనేక అంశాలలో మహిళ స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు చేయూతనిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు చేపల పెంపకం ద్వారా మరింత ఆదాయాన్ని పొందవచ్చని, సంఘాలను



ఆర్థికంగా బలోపేతం చేయవచ్చని తెలిపారు. మొట్టమొదట రెబ్బెన మండలంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ కేంద్రాన్ని ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని మిగతా మండలాలలో ఇలాంటి చేపల పెంపకం కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో మహిళా సంఘాలచే పుట్టగొడుగులు పెంపకం కొరకు ఆసక్తి ఉన్న మహిళా సంఘాల సభ్యులకు హైదరాబాద్ లో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలు వ్యాపారాలు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెంది ప్రతి మహిళ కోటీశ్వరురాలు కావాలన్నా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా లాభసాటి వ్యాపారాలు చేసి ఆదాయ వనరులను పెంచుకోవాలని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా చేపల పెంపకం దారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, ఎ. పి. ఎం.లు, సి. సి.లు, మండల సమాఖ్య అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు

## విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచి సామాజిక అంశాలపై అవగాహనను కలిగి ఉండాలి - జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచి సామాజిక అంశాలపై అవగాహనను కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని తన చాంబర్లో బాలశక్తి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సందర్శనకు వచ్చిన నిర్మల్ కేజీబీవీ విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలు




పెంచేందుకు జిల్లాలో ప్రత్యేకంగా బాలశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులకు కలెక్టర్ కార్యాలయ పనితీరు, రెవెన్యూ అంశాలు, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా చరిత్ర, రాజ్యాంగం, జనరల్ నాలెడ్జ్ పై పట్టు సాధిస్తే ప్రభుత్వ ఉద్యోగాలను సులభంగా సాధించవచ్చును అన్నారు. పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు సమీకృత జిల్లా కార్యాలయాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సలోమి కరుణ, డాక్టర్ శ్రీనివాస్, కేజీబీవీ విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## నేరడిగొండ పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**నేరడిగొండ మార్చి 21 సూర్యా మేజర్ న్యూస్ :**

మండలంలోని పోలీస్ స్టేషన్ ను శనివారం జిల్లా ఎస్పీ మహాజన్



సందర్శించారు శాంతి భద్రతల విషయములు పోలీస్ పాత్ర ముఖ్యమైనదని ప్రతి ఒక్కరు ఉత్సాహంగా మండలంలో పనిచేయాలని అన్నారు. ఎస్పీ మహాజనకు ముందుగా పూల మొక్క అందించి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్లో సుదీర్ఘంగా ఉన్న వాహనాలను ఉన్న పరిశీలించారు మహిళలకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు లేనియెడల చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన తక్షణము అక్కడ ఉండాలని అన్నారు. జిల్లా ఎస్పీ వెంబడి ఉట్నూర్ ఏఎస్పీ కాజల్, సీఐ భీమేష్, ఎస్సై శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది ఉన్నారు

# స్వయం సహాయక సంఘాలు గ్రామ సంఘాలు బలోపేతమవుతేనే మండల సమాఖ్య భలోపేతం



## - బోథ్ ఏపీఎం మాధవ్

**బోథ్, మార్చ్ 22,సూర్య మేజర్ న్యూస్**

గ్రామీణ ప్రాంతాలలోని పేదలు నిరుపేదలు కోసం అభివృద్ధి కోసం స్వయం సహాయక సంఘాలు గ్రామ సంఘాలు భలోపేతం అవుతేనే మండల సమాఖ్యలు జిల్లా సమాఖ్యలు బలోపేతంగా తయారవుతాయని బోథ్ ఎపిఎం మాధవ్ అన్నారు. శనివారం బోథ్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల అధ్యక్షతన మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాధవ్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు గ్రామ సంఘాలకు మండల సమాచాలకు జిల్లా సమైక్యలకు ఒక పిల్లర్ లాంటివి అని పిల్లేరులు గట్టిగా ఉంటే ఎంత పెద్ద బిల్డింగ్ అయిన గట్టిగా ఉంటుందని ఉదాహరణగా వివరించారు. క్షేత్రస్థాయిలో చిన్న సంఘాలను గ్రామ సంఘాలను బలోపేతం చేయవలసిన బాధ్యత గ్రామ సంఘాల అధ్యక్షుల గ్రామ సంఘాల వివోఏల పైన ఉందని అన్నారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య సమావేశంలో పెట్టిన అజెండా అంశాల పైన చర్చించాం జరిగింది. ప్రతి నెల సంఘాల పరుపులు సంఘాల పరుపులు సిఐఎఫ్ డీసీబీ స్త్రీ నిధి రికవరీ మొండి బకాయి వసూలు బ్యాంకు లింకేజ్ బ్యాంకు లింకేజీ గ్రామ సంఘాల పనితీరు గ్రామ సంఘాలలో జరుగుతున్న లావాదేవీలు గ్రామ సంఘాలలో జరుగుతున్న లావాదేవీల ఎస్విఈపి ప్రాజెక్టు చిన్న సంఘాల ఆడిట్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలఆపరేటర్కు స్వయం ఉపాధి కోసం స్వయం ఉపాధి కోసం పథకాల గురించి పైలెట్ ప్రజా ఫిర్యాదు వాని యుడిఐడి నీటి పొదుపు అవశ్యకత జాబ్ మేళా మహిళలు పిల్లల అక్రమ రవాణా తదితర అంశాల పైన గ్రామ సంఘాల ఓబిలకు అవగాహన కల్పించడం జరిగింది. ఎస్వి ఈపిఎపి యం గోవికర్ మాధవి మాట్లాడుతూ ఎస్వీఈపి అనేది ఇది కొత్త ప్రాజెక్టు అని ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలకు నైపుణ్యమైన రంగంలో రుణాలు అందించి వారి గొప్పది చూపించడమే ఈ ప్రాజెక్టు యొక్క ఉద్దేశమని బోత్ బిఆర్ఎస్ క్లస్టర్లో బజార్హత్నూర్ నేరడిగొండ బోత్ మండలాల మూడు మండలాలను కలిపి ఒక టిఆర్ఎస్ క్లస్టర్గా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్య కేంద్రంగా . పై మూడు మండలాల బిఆర్సి ముఖ్య కేంద్రం బోథ్ ఉంటుందని ప్రతి మండలం నుంచి ఈ బిఆర్సి సెంటర్లో ప్రతి మండలం నుంచి మండల సమాఖ్యకు సంబంధించిన ఐదుగురు ఓబీలు మొత్తం 15 15 మంది మండల సమైక్య ఓబీలు బిఆర్సి సెంటర్లో సభ్యులుగా ఉంటారని ఆ 15 మంది నుంచి ఒక మండలం నుంచి ఒకరిని ఎన్నుకొని అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారిగా నియమించడం జరిగింది అన్నారు. బిఆర్సి సెంటర్ కు రెండు బ్యాంక్ అకౌంట్ తీయడం జరిగిందని ఒక అకౌంట్లో సిఐఎఫ్ మరో అకౌంట్లో ఖర్చులకోసం తీయడం జరిగిందని మండల సమాఖ్యలు అందరికీ వివరించడం జరిగింది. సిబిఐ ఆడిటర్ ఆడ్యాల గంగాధర్ మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా చిన్న సంఘాల గ్రామ సంఘాల సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించుకోవాలని ప్రతి చిన్న సంఘం నుంచి గ్రామ సంఘం వరకు ప్రతి సంఘం పంచ సూత్రాలు పాటించే విధంగా సూత్రాలు పాటించే విధంగా సంఘాలు పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీఎం మాధవ్ ఎస్ వి ఈ పి ఏపిఎం మాధవి సిపిఓ ఆడిటర్ అద్యల గంగాధర్. ఎమ్మెస్ ఓబిలు ప్రమీల లక్ష్మి వసంత మండల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు సీసీలు సంజీవ గంగాధర్ లక్ష్మయ్య సుభద్రా శకుంతల విజయలక్ష్మి గంగాధర్ ఆపరేటర్ అశోక్ జ్యోతి వర్మ అకౌంటెంట్ సర్వేశ్వర్ వర్మ ఆఫీస్ బాయ్ పోశెట్టి వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## వడగళ్ల వానతో నేల వాలిన మొక్కజొన్న పంటను పరిశీలించిన ఎమ్మార్వో

**జన్నారం, మార్చి 22, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన వడగళ్ల వాన గాలితో మొర్రిగూడలో నేల వాలిన మొక్కజొన్న పంటను శనివారం స్థానిక ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి



సంగీతలు పరిశీలించారు.అదేవిధంగా సింగరాయిపేట,రాంపూర్, తిమ్మాపూర్,కిష్టాపూర్,కవ్వాల్,కలమడుగు గ్రామాలలో సైతం నేలవాలిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని స్థానిక వ్యవసాయ అధికారి సంగీతను ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి ఆదేశించారు. వారి వెంట స్థానిక ఏ. ఇ.ఓ లు ఉన్నారు.

## అక్రమ అరెస్టులతో, నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

**బెల్లంపల్లి, మార్చి 22, సూర్య మేజర్ న్యూస్:**

ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లి సాగర్ యాదవ్ విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏ చిన్న కార్యక్రమం చేపట్టిన ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం అడుగడుగునా అరెస్టులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని,



ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, స్కాలర్షిప్లు, ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తామని, అబద్ధపు హామీలు ఇచ్చి, వీటి కోసం బడ్జెట్ సమావేశాల్లో ఎటువంటి కేటాయింపులు లేకపోవడం శోచనీయమని, కాగా తాము అసెంబ్లీ ముట్టడి చేస్తామనే భయంతో ముందస్తుగా,రాష్ట్ర వ్యాప్తంగా అర్ధరాత్రి పూట విద్యార్థి నాయకుల ఇళ్లపై దాడి చేసి, అరెస్టు చేసి, నిర్బంధించడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని,అక్రమ అరెస్టులతో తమ పోరాటాలను ఆపలేరని, విద్యా రంగం పై సవితి తల్లి ప్రేమను విడనాడాలని, విద్యాశాఖ మంత్రి నియమించాలని, బడ్జెట్ ను సవరణ చేసి విద్యారంగానికి 20 శాతం నిధులను వెంటనే మంజూరు చేయాలని, లేనియెడల ఆలిండియా స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## మందకృష్ణ మాదిగ చేసిన అలుపెరుగని పోరాటంతోనే వర్గీకరణ

**గుడిహత్నూర్ మార్చి 22 మేజర్ సూర్య న్యూస్:**

గుడిహత్నూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు బడుగు గంగయ్య మాదిగ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరవీరులను స్మరిస్తూ అదేవిధంగా మూడు దశాబ్దాల సుదీర్ఘమైన పోరాటంలో ఎన్నో ఒడిదుడుకులు వచ్చినా ఇబ్బందులు వచ్చిన ఉద్యమమే ఊపిరిగా పనిచేసిన ఉద్యమ నాయకుల శ్రమను కష్టాన్ని గుర్తు చేసుకుంటూ సామాజిక ఉద్యమాలకు పెద్ద దిక్కు అయినా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే నేడు ఎస్సీ వర్గీకరణ సాధన అయిందని ఈ క్రమంలో వచ్చిన రిజర్వేషన్ అవకాశాలను యావత్ జాతి మొత్తం చైతన్యవంతంతో మాదిగ జాతి బిడ్డలను ఉన్నతమైన చదువులు చదివించేందుకు శ్రద్ధ పెట్టాలని ,అదేవిధంగా 30 ఏళ్ల పోరాటంలో అమరుల త్యాగ ఫలితం నేటి వర్గీకరణ ఎందరో ఉద్యమకారుల శ్రమ కష్టం ఇందులో ఇమిడి ఉందని గుర్తు చేశారు. ఈ పోరాటానికి అనేక అండదండలు అందించి ముందుకు నడిపినందుకు సహకరించిన శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సందూరి వినయ్ సాగర్ గుర్రాల ఆశన్న దోమకొండ సుధాకర్ మల్యాల కరుణాకర్ బడుగు రాజేశ్వర్ దవుల భువనేశ్వర్ చిట్యాల గంగన్న వాగ్ మారే అంకుష్ శ్రీకాంత్ జాన్ దావుల మహేష్ దోమ్మటి సురేష్ చిర్రా నరేష్ తార రవి జలంధర్ గైకాంబ్లే తదితరులు పాల్గొన్నారు.

# నీరు లేకుంటే మానవ మనుగడ లేదు

### - ప్రతి ఇంటికి ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలి

### - జల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

**కడెం,మార్చి 22, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో మార్చి 22 అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా మండల రైతులకు, మహిళ సమాఖ్య సభ్యులకు నీటి పొదుపు, నిత్యజీవితంలో నీటి ప్రాముఖ్యత, ఇంకుడు గుంతలు, తదితర అంశాలపై భూగర్భ జల శాఖ అధికారులు అవల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా భూగర్భ జల శాఖ అధికారి పి. శ్రీనివాస బాబు మాట్లాడుతూ, నీరు లేకుంటే మానవ మనుగడ సాధ్యం




కాదని, మనుషులకే కాకుండా జీవులన్నింటికీ నీరు చాలా అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా నీటిని వృధా చేయకుండా పొదుపు చేయాలన్నారు. ఎన్నో దేశాలు నీరు దొరకక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని. నీటిని పొదుపు చేయడం ద్వారా భావితరాలకు నీటిని అందించిన వారమవుతామని తెలిపారు. అనంతరం డిఆర్డిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీరు, నిత్యవసరాలకు వినియోగించిన నీరు ఇంకుడు గుంతలలో ఇంకి భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయి అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంకుడు గుంటల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆదర్శ రైతులు మల్లేష్, రాజమల్లు, బైరి గంగరాజు, లను అధికారులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అరుణ, మండల వ్యవసాయ అధికారి దినేష్, ఉద్యానవన అధికారి స్పందన, ఈజీఎస్ హెచ్ఆర్ సుధాకర్ , మిషన్ భగీరథ ఏఈఈ అభిలాష్, నీటిపారుదల ఏఈఈ విశాల్, మండల పంచాయతీ రాజ్ అధికారి కవిరాజ్, రైతులు, మహిళా సమాఖ్య సంఘ సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తేజపూర్‌లో వైద్య శిబిరం

**వాకిడి మార్చి 22,సూర్య మేజర్ న్యూస్**

వాంకిడి మండలంలోని తేజాపూర్ గ్రామంలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ వినయ్ ఉప్రే ఆధ్వర్యంలో జరిగిన ఈ



శిబిరంలో గర్భిణులు,బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సూచనలు అందించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వ్యాధి నిరోధక టీకాలను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచిస్తూ, ప్రతి నెల ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవడం ఆరోగ్య పరిరక్షణకు ఎంతో అవసరమని వైద్యులు తెలియజేశారు. అదనంగా, ఎండల నుంచి రక్షణ పొందడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రవి దాస్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోడు భూముల విషయంలో రైతులకు ఇబ్బంది కలిగించవద్దు- బిజెపి జిల్లా అధ్యక్షులు

**చింతలమనేపల్లి, మార్చి 202 సూర్య మేజర్ న్యూస్**

మండలం కేంద్రం లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో పోడు భూముల జోలికి ఫారెస్ట్ అధికారులు వెళ్ళొద్దని బిజెపి జిల్లా అధ్యక్షులు ధోని శ్రీశైలం అన్నారు. పోడు భూములు గూడెం, దిందా, గంగాపూర్, కోర్సిని, కర్జెల్లీ, బూరెపల్లి, అంబగట్ట గ్రామాలలో గల పోడు భూముల సమస్య విషయంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గత ప్రభుత్వం పోడు భూములకి అన్ని వర్గాల ప్రజల కి పట్టాలు ఇస్తామని హామీలు ఇచ్చి, నామా మాత్రముగా ఇద్దరు లేదా ముగ్గురికీ వారికి సంబందించిన వాళ్ళకి ఇప్పించి చేతులు దులుపుకున్నారు. ఈ పోడు భూముల మీద సన్నాకారు రైతులు చాలా మంది ఆధారపడి ఉన్నారని వారిని వ్యవసాయ పనులు చేసుకోవడానికి వెళుతున్న పేద రైతులను ఫారెస్ట్ అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తూ రైతులకి నిద్ర లేకుండా చేస్తున్నారని, ఫారెస్ట్ అధికారులు రైతులు చెసుకునె పనులని అడ్డుకొవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండి రాజేందర్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ ఎలుముల మల్లయ్య, చింతలమానపల్లి మండల అధ్యక్షులు డోకె రామన్న, కౌటాల మండల అధ్యక్షులు కుంచాల విజయ్, మాజీ మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్, ఒడిలా శంకర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి నేతలు అంటే వణికి పోతున్న ప్రభుత్వం

**-ఉస్మానియా యూనివర్సిటీలో అప్రజాస్వామికంగా ఇచ్చినటువంటి సర్క్యులర్ ని వెనక్కి తీసుకోవాలి. - తక్షణమే విద్యా శాఖ మంత్రిని నియమించాలి - విద్యా రంగ సమస్యలు,గురుకులలో సమస్యలు పరిష్కరించాలి - విద్యా రంగానికి 20 శాతం బడ్జెట్ కేటాయించాలని బిఆర్ఎస్వీ ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా - బిఆర్ఎస్వీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్.**

**బెల్లంపల్లి, మార్చి 22, సూర్య మేజర్ న్యూస్:**
బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికల శ్రావణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని అదేవిధంగా ఉస్మానియా యూనివర్సిటీలో నియామకాలను కొత్త వసతి గృహాల ఏర్పాటు చేయాలని, పిల్లలు చదువుకోడానికి సౌకర్యవంతమైనటువంటి లైబ్రరీలు ఏర్పాటు చేయాలని మరియు మహిళా విద్యార్థినులకు స్కూటీలను వెంటనే ఇవ్వాలని, ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, బిఆర్ఎస్వి నాయకులు




ప్రశ్నిస్తుంటే అక్రమంగా అరెస్టు చేయిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.ఉస్మానియా యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్, పరిపాలన అధికారులు విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి మేము సమ్మతంగా లేమని విద్యార్థులను కలవడం లేదు, సమస్యలను పరిష్కరించడం లేదు. పైగా ఇటీవల 13 మార్చ్ 2025 రోజున ధర్నాలు చేయకూడదని, నినాదాలు ఇవ్వకూడదని అప్రజాస్వామిక, నియంతృత్వ సర్కులర్ ను విడుదల చేసింది. మీరు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చే వరకు అదే విధంగా ఉస్మానియా యూనివర్సిటీ జారీ చేసిన అప్రజాస్వామిక సర్క్యులర్ ని వెనక్కి తీసుకునే వరకు,గురుకులలో విద్యార్థులు మరణిస్తున్న కూడా పట్టనటువంటి ఈ ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని విద్యా రంగానికి 20 శాతం బడ్జెట్ కేటాయించాలని మహిళ విద్యార్థినులకు స్కూటీ లు ఇవ్వాలి అని డిమాండ్ చేస్తూ ఈరోజు బిఆర్ఎస్వి అద్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపు ఇస్తే ఎక్కడికి అక్కడ విద్యార్థి నాయకులను అరెస్ట్ చేయడం ఈ కాంగ్రెస్ చిట్టినాయుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిగ్గుమాలిన చర్య అని అన్నారు.మీరు ఎన్ని అక్రమ నిర్బంధాలు చేసిన ఎన్ని అక్రమ కేసులు పెట్టిన కూడా భయపడేది లేదని మీరు ఇచ్చిన హామీలు,విద్యా రంగ సమస్యలు పరిష్కరించేవరకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీ, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ నేతృత్వంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అని ఈ దొంగ మాటల కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వచ్చి అయిన మీరు ప్రజలకు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాక పోరాటం కొనసాగిస్తాం అని ఈ చిట్టినాయుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వన్ని బిఆర్ఎస్వి పక్షాన హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ అక్రమ అరెస్ట్ లో రామకృష్ణపూర్ బిఆర్ఎస్వీ నాయకులు చంద్రకిరన్,కంది క్రాంతి, కుర్మా దినేష్, గొనె రాజేందర్,దేవి సాయి క్రిష్ణ ఉన్నారు.

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన**

## సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

**నేరగొండ మార్చి 22 సూర్య మేజర్ న్యూస్:**
అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసినందుకు బీసీ బిడ్డగా ముద్ర పడ్డాడని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సీఎం చిత్రపటానికి ఆడ గజేందర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాలాభిషేకం చేశారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై రాష్ట్రంలో ప్రజలు ఆశాదనాలు సంబరాలు జరుపుకుంటున్నారని నిరుద్యోగ యువతీ యువకులకు రాజు వికాస్ పథకం ఎంతో




ఉపయోగపడుతుందని ఈ పథకంతో నిరుద్యోగులు ఉపాధి పొందుతారని అన్నారు బిసి బిల్లు రాజీవ్ వికాస పథకంతో బీసీలకు బీసీ బాంధవుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎలేటి రాజశేఖర్ రెడ్డి, ఆడే వసంతరావు, యువ నాయకుడు బద్దం పోతారెడ్డి, కపిల్, నారాయణ, రాజు గౌడ్, సింగారపు స్వామి, తీగల విలాస్, గంధం నవీన్ ఎండి సద్దాం కాంగ్రెస్ కార్యకర్త నాయకులు ప్రజలు పాల్గొన్నారు

### దొంగను పట్టుకున్న టౌన్ పోలీసులు -8 లక్షల విలువగల సొమ్ము రికవరీ

**కాగజ్‌నగర్ , సూర్య మేజర్ న్యూస్**
కాగజ్‌నగర్ పట్టణంలోని బాలాజీ నగర్లో ఇటీవల మూడు దొంగ తనాలు జరుగగా పోలీసులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సీసీ టీవీ ఫుటేజ్,నిఘా బృందాలు,సాంకేతిక ఆధారాలను ఉపయోగించి అదే బాలాజీనగర్ ప్రాంతానికి చెందిన జంజిరాల ప్రదీప్‌ను చాక చక్యంగా టౌన్ సిఐ. రాజేంద్రప్రసాద్ తన సిబ్బందితో కలిసి పట్టుకోవడం జరిగింది.గత రెండు నెలల క్రిందట ప్రదీప్ తమ సమీప బంధువుల ఇల్లనే టార్గెట్ చేసి దొంగ తనాలకు తెగబడ్డాడు.వారు ఇచ్చిన ఫిర్యాదు




మేరకు కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలతో శనివారం నిందితుడిని అరెస్టు చేయడం జరిగిందనీ, 86.6గ్రాముల బంగారం.(12000)పన్నెండు వేల రూపాయల నగదు.ఒక సెల్ ఫోన్. టీ. ఎస్.03 ఎఫ్ ఎఫ్. 3556 నంబర్ గల కార్,రికవరీ చేసిన సొమ్ము విలువ 8 లక్షల వరకు ఉంటుందని అంచనా.ప్రజలందరూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద సి.సి.కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అప్పుడే నేరాల నియంత్రణకు సాధ్యమవుతుందని.ఎవరైనా కొత్త వ్యక్తులు కనపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని టౌన్ సిఐ పీ.రాజేంద్రప్రసాద్ కోరారు.

### నడక నరకమే?

**కాగజ్‌నగర్ , సూర్య మేజర్ న్యూస్**
కాగ జ్ నగర్ పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జికి ఒకపక్కన నడవాలంటే ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు.24×7 పెద్ద వాగు లాగ నిత్యం ప్రవహించే మురుగు నీరు,అలాగే ఈ మధ్య నాలా పై ఇనుప జాలీ వేశారు అది రొడ్డుకంటే అర ఫీట్ ఎత్తు వేశారు. దానితో నడుచుకుంటూ వెల్లే వారు కాస్త ఆద మరచి నడిస్తే వారి కాళ్ళు పచ్చడే? వాహన దారుల టైర్లు పేలుడే?అధికారులారా స్పందించండి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆశిస్తున్న బాధితులు.



### అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న బిఆర్ఎస్వి నాయకుల ముందస్తు అరెస్టు - అక్రమ అరెస్టులతో ప్రజా వ్యతిరేకతను రూపు మాపలేరు - బీఆర్ఎస్వి నాయకులు

**మందమర్రి,మార్చి 22,సూర్య మేజర్ న్యూస్**
నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడిలో భాగంగా హైదరాబాద్‌కు వెళ్తున్న బీఆర్ఎస్వి నాయకులను మందమర్రి పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఇచ్చిన పిలుపుమేరకు శనివారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బిఆర్ఎస్వి నాయకులు ఎండి ముస్తఫా, టౌన్ వైస్ ప్రెసిడెంట్ దాసరి నవీన్, ఎండి తాజ్ లను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారని ముస్తఫా తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు ఎండి ముస్తాఫా మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపడానికి తరలి వెళ్తున్న తమను అరెస్ట్ చేయడం తగదన్నారు. విద్యా రంగానికి బడ్జెట్లో 15% నిదులు కేటాయించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న విద్యార్థి నాయకులను అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరని అన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం 23108 కోట్ల బడ్జెట్ ను విద్యా రంగానికి కేటాయించడం వల్ల విద్య పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టం అవుతుందని ఆన్నారు. ఇప్పటికే ఈ రాష్ట్రంలో దాదాపు రూ 8 వేల కోట్లు విద్యార్థులకు రావాల్సిన స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్, లు పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే వాటిని విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయింపులు ఫీజు రీయింబర్స్మెంట్ కూడా సరిపోని పరిస్థితి నెలకొందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గంపెడు హామీలు ఇచ్చి తమ బడ్జెట్‌లో అరకొర కేటాయింపులు చేపట్టి విద్యా



రంగాన్ని ఆద:పాతాళానికి తొక్కడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రతి విద్యార్థికీ 5 లక్షల విద్య భరోసా కార్డుకు బడ్జెట్ కేటాయింపులో సున్నా అని విమర్శించారు. ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఊసే లేదని, ప్రతి మండలానికి ఒకటి అని చెప్పి నేడు నియోజకవర్గానికి ఒకటి ఇంటర్నేషనల్ స్కూల్ ఇస్తామని అనడం దానికి బడ్జెట్ కేటాయించక పోవడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. 3 లక్షల లోపు వార్షికాదాయం ఉన్నవారికి బీసీలకు మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తామని చెప్పి మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అక్రమ అరెస్టులు అప్రజాస్వామికమన్నారు.

### రామకృష్ణాపూర్ లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి

**రామకృష్ణాపూర్, మార్చి 22, సూర్య మేజర్ న్యూస్.**
మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి రామకృష్ణాపూర్ పట్టణంలోని నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం పరిశీలించడం జరిగింది ఇందులో భాగంగా ముందుగా బిఎల్ అల్ఫోన్స కాన్వెంట్ హై స్కూల్, తవ్వకాల్ హై స్కూల్ లో పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేసి అనంతరంరామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో రౌడీషీటర్లకు పిలిపించి కౌన్సిలింగ్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ.. అందరూ సత్ప్రవర్త తోటి ఉండాలని ఎవరు కూడా లా అండ్ ఆర్డర్ ఇష్యులు చేయకూడదని చెప్పి ఎటువంటి భూ సెటిల్మెంట్లు చేయకూడదు ఎటువంటి పంచాయతీలు చేయకూడదు ఫీచర్లో ఎటువంటి క్రైమ్ లో ఇన్వాల్వ్ అవ్వద్దు అని అన్నారు, ఇన్వాల్వ్ అయితే చాలా సీరియస్ యాక్షన్ తీసుకోబడుతుంది అని చెప్పి వార్నింగ్ ఇవ్వడం జరిగింది ఏదైనా సమాచారం ఉంటే పోలీసు వారితో షేర్ చేసుకోవాలి. అంతేగాని ఎటువంటి క్రైమ్ లో ఇన్వాల్వ్ అవ్వద్దు సత్ప్రవర్తన కలిగిన వారు పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని చెప్పి ఎవరైతే సత్ప్రవర్తన తోటి కలిగి ఉంటారు వారి సీట్లు తొలగించబడతాయి అని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై జి రాజశేఖర్ ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

### ఫారెస్ట్ అధికారులు ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు ......ఖానాపూర్ ఎమ్మెల్యే శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్



**దస్తురాబాదు,సూర్య మేజర్ న్యూస్**
కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో అభివృద్ధి పనులకు అటవీ శాఖ అధికారులు ఆటంకం కలిగిస్తున్నారని, అటవీ నిబంధనల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు..ఇటీవల దస్తురాబాద్ మండలంలోని దేవునిగూడ నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని,అటవీ శాఖ మంత్రి తక్షణమే చర్యలుతీసుకోవాలనిఅన్నారు.ఆదిలాబాద్,మంచిర్యాల,నిర్మల్ఫారెస్ట్ అధికారులు ఆదేశాలు జారీచేసి అభివృద్ధి సక్రమంగా జరగడానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని కోరారు.